RNI NO:APTEL/2018/76747

# నవతరం

తెలుగు దిన పత్రిక

NAVATARAM TELUGU DAILY

ఎడిటర్ : శిరిగిరి వరదరాజు

పబ్లిషింగ్ : రాజమహేంద్రవరం | సంపుటి : 11 | సంచిక : 305 | AP/TEL/2018/76747 | శనివారం 13 - 12 - 2025 | పేజీలు : 04 | వెల : 01 రూ..

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor



35 రోజులకు శ్రీవారి మెయిన్ హుండీ

ఆదాయం రూ. 1 కోటి, 87 లక్షల, 33 వేలు.



నాడు వైసిపి పాలనలో విధ్వంసం నేడు

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం




# 8 వేలు కాదు, 25 వేల ఉద్యోగాలు

## సీఎం చంద్రబాబు ప్రతిపాదనకు ఒప్పుకున్న కాగ్నిజెంట్

విశాఖలో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

సీఎం విజ్ఞప్తితో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని సీఈఓ ప్రకటన

విశాఖను టెక్నాలజీ కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం

కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ కంపెనీల కార్యకలాపాలకు శ్రీకారం

కొత్త కంపెనీల రాకతో రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు

**ఆంధ్రప్రదేశ్, నవతరం :**

పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన విశాఖపట్నం, ఇప్పుడు టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో బలమైన ఐటీ పర్యావరణ వ్యవస్థను (ఎకో సిస్టం) నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు విశాఖకు తరలివస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ

2






# మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్

## హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రేపు రాత్రి 7 గంటలకు

మ్యాచ్‌కు ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడి

మ్యాచ్ కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు

టిక్కెట్లు ఉన్నవారు మాత్రమే మ్యాచ్‌కు రావాలని సూచన

**తెలంగాణ, నవతరం :**

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రేపు రాత్రి 7 గంటలకు జరగనున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గ్లోబల్ సాకర్ లెజెండ్ లియోనెల్ మెస్సీతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 'మెస్సీ గోట్ ఇండియా' టూర్‌లో భాగంగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌ల కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడించారు. టిక్కెట్లు కలిగిన వారు మాత్రమే మ్యాచ్‌కు హాజరుకావాలని సూచించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో 34 చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మిగతాది 2 లో...

## దావోస్ లో ఏం జరిగిందో చెప్పిన మంత్రి నారా లోకేశ్

విశాఖలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన

ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించామని వెల్లడించిన మంత్రి లోకేష్

దావోస్‌లో తన పుట్టినరోజున ఒప్పందానికి బీజం పడిందని వెల్లడి

ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఇదే నిదర్శనమని వ్యాఖ్య

చంద్రబాబు నాయకత్వ పటిమ వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం

**ఆంధ్రప్రదేశ్, నవతరం :**

ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగంలో కొత్త శకం మొదలైంది. అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం కాగ్నిజెంట్, విశాఖపట్నంలో తన శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మధురవాడ ఐటీ సెజ్‌లో శుక్రవారం

2



## రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజం

- కేసీఆర్, కేటీఆర్ ఎప్పటికీ తమకు స్నేహితులే అన్న అఖిలేశ్ యాదవ్
- ప్రజలు ఒకసారి స్వీకరిస్తారు.. మరోసారి పునఃపరిశీలించుకునే అవకాశం ఇస్తారని వ్యాఖ్య
- యూపీలో ఎస్పీలా మేం బౌన్స్ బ్యాక్ అవుతామన్న కేటీఆర్

**తెలంగాణ, నవతరం :**

రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజమని, పరిస్థితులు మారుతాయని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ అన్నారు. ప్రజలు తిరిగి కేసీఆర్‌కు పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని అన్నారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లోని కేసీఆర్ ఇంటికి అఖిలేశ్ యాదవ్ వచ్చారు. కేటీఆర్, హరీశ్ రావు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. అనంతరం అఖిలేశ్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్, కేటీఆర్ ఎప్పటికీ తమకు స్నేహితులేనని, తాము ఎప్పటికీ వారితోనే



## నేను కూడా సీఎం అవుతా

- బీఆర్ఎస్ నేతలను గుంటనక్కలతో పోల్చిన కవిత....
- అవినీతి చిట్టా విప్పుతానంటూ హెచ్చరిక
- తాను హరీశ్ ను విమర్శిస్తే బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని మండిపాటు....

2



**తెలంగాణ, నవతరం :**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నేతలపైనా, బీజేపీపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తే నేతల అవినీతి చిట్టా మొత్తం విప్పుతానని,

## వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

### ప్రపంచ కప్ గెలిచిన అంధుల జట్టుతో పవన్ భేటీ

ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత

క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ

కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు



**జాతీయం, నవతరం :**

ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు,

2

## విమాన ఛార్జీల పెరుగుదలపై రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన

- టిక్కెట్ ఛార్జీలపై ఏడాది పొడవునా పరిమితి విధించడం సాధ్యం కాదని స్పష్టీకరణ
- పండుగల సీజన్‌లో టిక్కెట్ ధరలు పెరగడం సహజమేనని వెల్లడి
- అవసరమైనప్పుడు మాత్రం ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందన్న రామ్మోహన్ నాయుడు

**జాతీయం, నవతరం :**

విమానయాన రంగంలో టిక్కెట్ ఛార్జీల పెరుగుదలపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ

2



# నేను కూడా సీఎం అవుతా

గుంటనక్కల్లాంటి వారిని వదిలిపెట్టనని తీవ్రంగా హెచ్చరించారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్‌తో కలిసి నేను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేస్తున్నానని అంటున్నారు. అలాంటి గుంటనక్కలకు చెబుతున్నా.. నాపై అనవసరంగా దాడి చేస్తే మీ చిట్టా మొత్తం విప్పుతా. ఇది జస్ట్ టాస్ మాత్రమే, అసలైన టెస్ట్ మ్యాచ్ ముందుంది" అని కవిత వ్యాఖ్యానించారు. తాను కూడా ఏదో ఒకరోజు ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. "ఆడపిల్ల కదా అని తేలిగ్గా తీసుకుంటున్నారేమో.. ఒక్కొక్కరి తోలు తీస్తా. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ జరిపిస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూములను నివాస భూములుగా మార్చారని, ఉద్యమ సమయంలో చాలా మందిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించే... రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు. హరీశ్ రావుపై తాను ఆరోపణలు చేస్తే... బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. తన భర్త ఫొటో చూపిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్

మెస్సీ రేపు సాయంత్రం 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటాడు. అక్కడి నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, అక్కడి నుంచి ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలను ఖరారు చేశారు. రేపు రాత్రి మెస్సీ ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే బస చేయనున్నాడు.

## రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజం

ఉంటామని అన్నారు. కేటీఆర్ ఎప్పుడు కలిసినా ఆప్యాయంగా మాట్లాడతారని, సొంత మనిషిలా అనిపిస్తారని అన్నారు. హైదరాబాద్ ఎప్పుడు వచ్చినా తాను కలుస్తున్నానని తెలిపారు. రాజకీయాల్లో ఒడిదుడుకులు ఉంటాయని, ప్రజలు ఒక్కోసారి స్వీకరిస్తారని, మరోసారి మన విషయాలను పునఃపరిశీలించుకునే అవకాశం ఇస్తారని ఆయన అన్నారు. ఒకప్పుడు తాము తక్కువ సీట్లు గెలిచామని కానీ అదే ప్రజలు మళ్లీ తమ వెంట నిలిచారని ఆయన అన్నారు. అక్కడ బీజేపీ రెండో స్థానంలో ఉందని మనం ప్రజల వెంట నిలబడినప్పుడు ఏదో ఒక రోజు ప్రజలే మన పార్టీల వెంట నిలబడతారని, అండగా ఉంటారని తెలిపారు. తెలంగాణలోనూ పరిస్థితులు మారతాయని ఆశిస్తున్నామని అన్నారు. దేశం ప్రగతిశీల మార్గంలో వెళ్లే అవసరం ఉందని అన్నారు. దూరదృష్టితో ముందుకు వెళ్లాలని, విభజన రాజకీయాలు అంతం కావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్‌తోనూ మాట్లాడానని, త్వరలోనే వచ్చి ఆయనను కలుస్తానని అన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ త్వరలోనే అఖిలేశ్ యాదవ్ కేసీఆర్‌తో సమావేశం అవుతారని అన్నారు. హైదరాబాద్ వచ్చిన అఖిలేశ్ యాదవ్‌కు తాము స్వాగతం పలుకుతామని చెబితే, స్వయంగా వచ్చి కలుస్తానని, చర్చిస్తామని చెప్పారని తెలిపారు. కేసీఆర్ ఇంటికి వచ్చి తమతో సమయం గడిపి ఆతిథ్యం స్వీకరించారన్నారు. గతంలో శాసనసభలో అధికారం కోల్పోయిన తర్వాత పార్లమెంట్‌లో తక్కువ సీట్లు సాధించినా ప్రజల వెంబడి నిలబడినందుకు అఖిలేశ్ యాదవ్ పార్టీ ఇప్పుడు 37 మంది ఎంపీలను గెలిపించుకొని దేశంలోని మూడవ అతిపెద్ద పార్టీగా నిలిచిందన్నారు. అఖిలేశ్ పార్టీ స్ఫూర్తితో బీఆర్ఎస్ కూడా భవిష్యత్తులో ముందుకు సాగుతుందని కేటీఆర్ అన్నారు. ప్రజల వెంట నిలబడి మరోసారి తప్పకుండా ప్రజల ఆశీర్వాదాలు పొందుతామని ఆయన అన్నారు. బీఆర్ఎస్ మళ్లీ బౌన్స్ బ్యాక్ అవుతుందని, మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తామన్నారు.

## మరవెల్లిలో శాంతియుతంగా కాంగ్రెస్ శోభాయాత్ర



**నవతరం, సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, డిసెంబర్ 12:** మండలంలోని మరవెల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలోని పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, గ్రామంలో ఉన్న ప్రాథమిక అవసరాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైనేజీ, రహదారులు, త్రాగునీటి వంటి పలు అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, నాయకులు వాటిని గమనించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన గతంలో చేపట్టిన సీసీ రోడ్లు, పాఠశాల పరిసరాల్లో జరిగిన పనులు వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలనే అభిప్రాయాన్ని మాజీ స్థానిక ప్రజాప్రతినిధులు వ్యక్తం చేశారు. ప్రజల సూచనలు, అవసరాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు హాజరు కాని 15 మంది ఉద్యోగులపై చర్యలు

**సూర్యాపేట, డిసెంబర్ 12 నవతరం :** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరైన 15 మంది ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకున్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గత 11వ తేదీన నిర్వహించిన మొదటి విడత ఓటింగ్ సందర్భంగా, తుంగతుర్తి మండలంలో 8 మంది, ఆత్మకూరు (ఎస్) మండలంలో 7 మంది ఉద్యోగులు తమకు కేటాయించిన ఎన్నికల బాధ్యతలకు హాజరు కాలేదని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం వారికి కారణం చెప్పాలని నోటీసులు జారీ చేసి చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం ఏ రూపంలోనూ సహించబోదని హెచ్చరించిన కలెక్టర్, విధులకు ఉత్తర్వులు అందుకున్న ప్రతీ ఉద్యోగి తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమని, విధుల్లో అలసత్వంపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పులివెందుల డిసెంబర్ 12 (నవతరం):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఖాజా మొనిద్దీన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య లు పేర్కొన్నారు. లింగాల లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే%-%డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అక్కడి గృహాలను పరిశీలించి దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం జరిగినది. యం.ఎల్.హెచ్.పి/ సి.హెచ్.ఓ లకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు డాక్టర్: ఖాజా మొనిద్దీన్ గారు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా కల్పిస్తూ, డాక్టర్: ఖాజా మొనిద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రైడే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్:ఖాజా మొనిద్దీన్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని, వాడని వస్తులను కుండలు, ప్లాస్టిక్ సామానులు, డబ్బాలు వంటి వస్తువులను ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో లింగాల వైద్యాకారి డాక్టర్: ప్రసన్న కుమార్, డాక్టర్: గౌతమి. పి.హెచ్.ఎన్ కుసుమ కుమారి పాల్గొన్నారు.

# విమాన ఛార్జీల పెరుగుదలపై రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన



రంగంలో ఏడాది పొడవునా టిక్కెట్ ఛార్జీలపై పరిమితి విధించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టిక్కెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లుపై ఆయన మాట్లాడారు. టిక్కెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని, వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని అన్నారు. అప్పుడే కొత్త సంస్థలు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. పండుగల సీజన్‌లో మాత్రం టిక్కెట్ ధరలు పెరగడం సహజమే అన్నారు. అలాగని ఆయా సంస్థలు ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుకుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. అవసరమైనప్పుడు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని అన్నారు. కంపెనీలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే కేంద్రం జోక్యం చేసుకున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. కరోనా, కుంభమేళా, పహల్గామ్ ఉగ్రదాడి వంటి సమయాల్లో విమాన టిక్కెట్ ధరలు పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందని గుర్తు చేశారు. కేంద్రం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టిక్కెట్ ధరలను అదుపు చేసిందని అన్నారు. ఇండిగో సంక్షోభ సమయంలోనూ టిక్కెట్ ధరలను నియంత్రించినట్లు సభకు తెలిపారు. ఈశాన్య, దక్షిణాదిలోని 25 మార్గాల్లో టిక్కెట్ల ధరలను స్థిరంగా ఉంచేందుకు 'ఫేర్ సే ఫర్సత్' పథకాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏవియేషన్ ఎకో సిస్టం అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని అన్నారు. ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని ఆయన అన్నారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే టిక్కెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని అన్నారు.

# దావోస్ లో ఏం జరిగిందో చెప్పిన మంత్రి నారా లోకేశ్



జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖకు కాగ్నిజెంట్ రావడం ఒక చారిత్రక మైలురాయి అని, నగరాన్ని రాష్ట్రానికి ఆర్థిక పవర్‌హౌస్‌గా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది మరింత బలాన్నిస్తుందని అన్నారు. ఈ ఒప్పందం వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను ఆయన సభతో పంచుకున్నారు. "ఈ ఒప్పందం వెనుక ఓ కథ ఉంది. నా పుట్టినరోజైన జనవరి 23న దావోస్‌లో ఈ ప్రయాణం మొదలైంది. నేను కాగ్నిజెంట్ ప్రతినిధి రవి గారిని కలిసినప్పుడు, ఆయన ఎన్నో ప్రశ్నలు అడిగారు. అన్నింటికీ ఓపికగా సమాధానమిచ్చాను. ముఖ్యమంత్రి గారి అనుమతితో ఎకరా భూమిని కేవలం 99 పైసలకే కేటాయిస్తామని చెప్పాను. నా మాటలకు రవి గారు ఆశ్చర్యపోయారు. ఇది నిజంగా సాధ్యమేనా అని అడిగారు. ఇదే విషయం సీఎం గారితో చర్చిస్తే.. 99 పైసలకే భూమి ఇస్తే పరిశ్రమలు వస్తాయా అని ఆయన ప్రశ్నించారు. అవకాశం ఇస్తే విశాఖలో చరిత్ర సృష్టిస్తానని నేను బదులిచ్చాను. ఆ నమ్మకంతోనే ఈ రోజు కాగ్నిజెంట్ విశాఖకు వచ్చింది" అని లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి 11 నెలల సమయం అంటే చాలా ఎక్కువ. ఆయన ప్రతీదీ రియల్ టైమ్‌లో జరగాలని ఆశిస్తారు. ఆయన కేబినెట్‌లోని మంత్రులందరికీ రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఇచ్చారు. అందరూ 1995 నాటి యుగం గురించి మాట్లాడుతున్నారు, కానీ ఇప్పుడు 2024 యుగం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌ను, తెలుగువారిని గర్వపడేలా చేస్తాం" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. "చాలా రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడతాయి. కానీ ఆంధ్రప్రదేశ్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' గురించి మాట్లాడుతోంది. ఇక్కడ నిర్ణయాలు ఫైళ్లలో ఆగిపోవు, ఇలాంటి శంకుస్థాపనలుగా రూపాంతరం చెందుతాయి. మేము రెడ్ టేప్‌ను రెడ్ కార్పెట్‌గా మార్చేశాం. అందుకు కాగ్నిజెంట్ రాకే ప్రత్యక్ష ఉదాహరణ" అని ఆయన అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టమని, ఆయన పెద్ద కలలు కంటారని, రాష్ట్రాన్ని అంతకంటే ఉన్నత శిఖరాలకు తీసుకెళతామని లోకేశ్ తెలిపారు. కాగ్నిజెంట్ విశాఖను ఎంచుకోవడం ప్రభుత్వ పాలనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# 8 వేలు కాదు, 25 వేల ఉద్యోగాలు

హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. తమ సంస్థ ద్వారా విశాఖలో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగ్నిజెంట్ సంస్థ మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో ఈ అత్యాధునిక క్యాంపస్‌ను నిర్మించనుంది. 2033 నాటికి మూడు దశల్లో నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2026 నాటికి అందుబాటులోకి తీసుకురానున్నారు. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ క్యాంపస్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి భవిష్యత్ సాంకేతికతలపై దృష్టి సారించనున్నారు.





### హైదరాబాద్ స్ఫూర్తితో విశాఖ అభివృద్ధి

ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, "మూడు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌లో ఐటీకి పునాదులు వేశాం. ఆ విజన్ కారణంగానే నేడు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఏఐ టెక్నాలజీలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగానే విశాఖను నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ సంస్థలో 85 శాతం మంది ఉద్యోగులు భారతీయులే కావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో ఈ క్యాంపస్‌లో లక్ష మంది ఉద్యోగులు పనిచేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

### 25 వేల ఉద్యోగాలు... సీఎం చొరవతో కీలక ప్రకటన

ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాగ్నిజెంట్ తొలుత 8 వేల ఉద్యోగాలు కల్పించాల్సి ఉంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందు సీఈఓ రవికుమార్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన చంద్రబాబు, విశాఖ యువత కోసం ఉద్యోగాల సంఖ్యను 25 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కోరికను మన్నించిన రవికుమార్, 25 వేల ఉద్యోగాలు ఇస్తామని ఇవాళ వేదికపైనే ప్రకటించారు. విశాఖకు రావడం తన సొంతింటికి వచ్చినట్టుగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

### అభివృద్ధికి చిరునామా విశాఖ

విశాఖ నగరం అత్యుత్తమ కనెక్టివిటీ, నివాసయోగ్యమైన వాతావరణం కలిగి ఉందని సీఎం తెలిపారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరం కూడా ఇదే. 2032 నాటికి విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం," అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఐటీ కంపెనీలకు ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించడం ఒక గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు.

### ఒకే రోజు 9 సంస్థలకు శంకుస్థాపనలు

కాగ్నిజెంట్‌తో పాటు టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్, ఫ్లూయెంట్ గ్రిడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ టెక్నోసాఫ్ట్ తదితర కార్యాలయాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సంస్థల ద్వారా రాష్ట్రానికి అదనంగా రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటికే నగరంలో 150కి పైగా టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని, గూగుల్ కూడా త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం



శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

# లారీ ఢీకొని పంచాయతీ కార్మికుడు మృతి



(నవతరం-రాజానగరం)దరాజానగరం జాతీయరహదారి వైఎస్ఆర్ జంక్షన్లో శుక్రవారం గ్రామ పంచాయతీలో విధులు నిమిత్తంటి విఎస్ మోటర్ సైకిల్ పై చంద్రమళ్ళ వీర్రాజు, కొత్తపల్లిశ్రీను(36) వైఎస్ఆర్ జంక్షన్ సర్వీస్ రోడ్ జాతీయ రహదారి వైపు మలుపు తిరుగుతుండగా రాజమహేంద్రవరం వైపుకువెలుతున్న లారీ ఢీ కొంది ఈ ప్రమాదంలో శ్రీను నడుముకు తీవ్ర గాయాలైనాయి. చికిత్స కోసం108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలో శ్రీను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు శ్రీనుకి భార్య 13 ఏళ్ల కుమార్తె ఉన్నారు .దీనిపై ఎస్సైజీవివి సత్యనారాయణకేసునమోదుచేసిదర్యాప్తు చేపట్టారు.

# మండల పార్టీ అధ్యక్షులు అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



(నవతరం - రావులపాలెం ) రావులపాలెం – నాయకత్వ పటిమ, పార్టీ పట్ల అంకితభావంతో, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్తూ పార్టీ బలోపేతానికి మండల పార్టీ అధ్యక్షులు కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుల కోసం నిర్వహించిన అవగాహన తరగతులకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. క్యాడర్ నిర్వహణతో పాటు లబ్ధిదారులకు పథకాల కార్యాచరణ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని, సోషల్ మీడియాల బాధ్యతాయుతమైన వినియోగంపై విలువైన సూచనలు అందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో మండల పార్టీ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమన్నారు.

# ఎమ్మెల్యే బండారు కు కృతజ్ఞతలు తెలిపిన అగ్నికుల క్షత్రియ సంఘాలు



(నవతరం - రావులపాలెం ) రావులపాలెం – కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా అగ్నికుల క్షత్రియులైన కొత్తపేట మండలం వానపల్లికి చెందిన మాస్కపల్లి త్రిమూర్తులును నియమించినందుకు ఎమ్మెల్యే బండారుకు ఆ సామాజిక వర్గీయులు కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వారంతా ఎమ్మెల్యేను కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. పాలకమండలిలో పాయకరావుపేటకు చెందిన గోశాల అప్పలనరసమ్మ ఇప్పటికే సభ్యులుగా స్థానం పొందారని, మాస్కపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా సైతం అవకాశం కల్పించడం సంతోషదాయకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాత పినపోతు గజేంద్రుడు విగ్రహాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వారికి తెలిపారు. అగ్నికుల క్షత్రియ సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలియజేశారు.

# అమలాపురంలో పోలీసుల రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ

### హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు మార్గం
### అమలాపురం టౌన్ సీఐ పి. వీరబాబు




(నవతరం- అమలాపురం) అమలాపురం పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల' సందర్భంగా ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ ర్యాలీలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ (%జ×%) పి. వీరబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో సంభవించే మరణాలలో ఎక్కువ భాగం తలకు గాయాలు కావడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన సూచించారు.స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రోడ్డు భద్రతకు సంబంధించిన బ్యానర్లు మరియు నినాదాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ ఏసుబాబు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.?రోడ్డు నిబంధనలను ఉల్లంఘించకుండా, క్రమశిక్షణతో వాహనాలు నడిపి కుటుంబాలకు అండగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు.

## ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో

# ప్రజాదర్బార్ కి వెల్లువెత్తిన ప్రజానీకం

### స్వయంగా వినతులు స్వీకరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





( నవతరం- ఆలమూరు) ఆలమూరు – ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శు క్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని 18 గ్రామాల నుంచి విశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వినతులు అందజేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. జాతీయరహదారి కి బడుగువానిలంక గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు నిర్మించాలని ఆ గ్రామానికి చెందిన నాయకులు ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సర్వీస్ రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ల వ్యవహార శైలిపై కొందరు ఫిర్యాదు చేయగా సంబంధిత డాక్టరుతో ప్రజలకు ఏ ఇబ్బంది తలెత్తకుండా సేవలు అందించాలని మరలా రోగుల నుంచి ఏదైనా ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. పెనికేరులో పంట పొలాల ముంపునకు కారణం అవుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ తో సహా ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కాకుంటే అధికారులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 149 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

### బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రుల బృందం:స్పందించిన జిల్లా యంత్రాంగం

- మృతుల కుటుంబాలకు రూ:7లక్షలు,క్షతగాత్రులకు రూ:2,50,000/-లు నష్టపరిహారం ప్రకటించిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.
- సహాయ చర్యలు ముమ్మరం చేసిన ఎమ్మెల్యే శిరీషదేవి
- రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి



(నవతరం- రంపచోడవరం) చింతూరు ఘాట్ రోడ్డు బస్సు ప్రమాద బాధితులను ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదు కుంటుందని మంత్రులు బృందం వెల్లడించారు. చింతూరు తులసిపాక రాజుగారి మెట్ట వద్ద ఘాట్ రోడ్డులో శుక్రవారం బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి ఆధ్వర్యంలో శుక్రవారం క్షతగాత్రులను, మృత దేహాలను మంత్రుల బృందం పరామర్శించారు.. ఈ సందర్భంగా హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత రవాణాశాఖ మంత్రి ఎమ్. రాం ప్రసాద్ రెడ్డి, గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడిసంధ్యారాణిలు చింతూరు ప్రాంతీయ ఆసుపత్రిలో మృతుల బంధువులు, క్షతగాత్రులతో మాట్లాడుతూ ఇలాంటి సంఘటన చాలా దురదుష్టకరం అని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారికి అన్ని విధాలుగా ఆదు కుంటామని భరోసా కల్పించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ఈ సంఘటన లో 9 మంది మృతి చెందగా 28 మంది గాయల పాలయ్యారు. 9మృతదేహాలకు త్వరగా పోస్టు మార్టం చేసి బంధువులకు అప్పజెప్పాలని వైద్యాధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఇప్పటికే ఈ సంఘటన పై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి లో పెట్టమని స్పష్టం చేశారు. సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ:5లక్షలు, కేంద్ర ప్రభుత్వం నుండి రూ:2 లక్షలు నష్టపరిహారం ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ:2 లక్షలు, కేంద్ర ప్రభుత్వం నుండి రూ:50,000/-లు నష్ట పరిహారం అందించనున్నట్లు మంత్రులు ప్రకటించారు. కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ITDA PO బచ్చు స్మరణ్ రాజ్, చింతూరు PO శుభం నొక్వాల్, చింతూరు ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు కోటిరెడ్డి AD &HO పుల్లయ్య, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాన్, చింతూరు మండల పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్, మోతుగూడెం ఎంపీటీసీ వేగు నాగేశ్వరరావు, మారేడుమిల్లి మండలపార్టీ అధ్యక్షులు గురుకు శేషకుమార్, మారేడుమిల్లి జనసేన మండలపార్టీ అధ్యక్షులు మళ్ళ దుర్గా ప్రసాద్, మారేడుమిల్లి తెదేపా మండలపార్టీ ఉపాధ్యక్షులు దూడ సువర్ణ కర్ణ కుమార్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు అప్పాజీ, జహంగీర్, కర్రి సన్యాసి రెడ్డి, అరకు పార్లమెంట్ ఎస్టీ విభాగం నాయకులు ఇల్లా చిన్నారెడ్డి, తెదేపా నాయకులు గడేసుల రంజిత్, సయ్యద్ ఆసిఫ్ నరసింహారావు, సురేష్ చౌదరి శ్రీరాంరెడ్డి, పొదిలి రామారావు , శీలం తమయ్య, కుంజా బాలకృష్ణ, తీగల రవి, తీగల కవిత, సతీష్, నాగార్జున, లక్ష్మణ రాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ.స్వప్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

















# క్షమించండి, తీర్పు అనంగీకారం!

**లోక్‌సభ, రాజ్యసభ మాజీ సభ్యులు, అడ్వకేట్**

('ద ఫ్రీ ప్రెస్ జర్నల్' సౌజన్యంతో)

'తమిళనాడు రాష్ట్రం వర్సెస్ తమిళనాడు గవర్నర్' కేసులో సుప్రీం కోర్టు ఇటీవల తీర్పు చెప్పింది. ఈ తీర్పు నేపథ్యం: తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆమోదించ లేదు. వాటిని ఆయన రాష్ట్రపతికి పంపించారు. రాష్ట్రపతి కూడా ఆ బిల్లులకు సమ్మతి తెలుపలేదు. మరోసారి పరిశీలించవలసిందిగా కోరుతూ శాసనసభకు తిప్పి పంపనూ లేదు. ఈ పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం%-%గవర్నర్ మధ్య వివాదానికి దారితీసింది. ఇక్కడ మూడు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి: 1. ఆమోదం పొందని బిల్లుపై సుప్రీం కోర్టు విచారణ జరిపి తీర్పు చెప్పగలదా? శాసనసభ ఆమోదించి పంపినా గవర్నర్ లేదా రాష్ట్రపతి దానికి సమ్మతి ఇవ్వనప్పుడు అది చట్టం హోదా పొందినట్లేనని భావించ వచ్చా? 2. ఆ బిల్లుకు ఆమోద ముద్ర వేయాలంటూ గవర్నర్ లేదా రాష్ట్రపతిని, ఆర్టికల్ 142 కింద, సంపూర్ణ న్యాయం అనే సూత్రం ప్రాతిపదికగా సుప్రీం కోర్టు బలవంత పెట్టగలదా? 3. శాసన సభ%-%గవర్నర్ మధ్య వివాదాన్ని పరిష్కరించే అధికారం రాజ్యాంగం సుప్రీం కోర్టుకు దఖలు పరిచిందా?

### రాజ్యాంగం ఏం చెబుతోంది?

ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ బిల్లును అందుకున్న తరువాత సాధ్యమైనంత త్వరగా దానికి ఆమోదముద్ర వేయాలి లేదా తన వ్యాఖ్యలు జోడించి వెనక్కు పంపాలి లేదా రాష్ట్రపతికి నివేదించాలి. ఒకసారి తిప్పిపంపిన తర్వాత, శాసనసభ ఆ బిల్లును మళ్లీ పంపితే, దానికి ఆమోదముద్ర వేయడం తప్ప గవర్నర్‌కు మరో మార్గం లేదు. తమిళనాడు విషయంలో బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర వేయలేదు, వెనక్కు పంపలేదు. శాసనసభ తనకుతానుగా అదే బిల్లును రెండోసారి ఆమోదించి గవర్నర్‌కు పంపింది. గవర్నర్ ఎంతకాలం బిల్లును పెండింగులో పెట్టగలరు? రాజ్యాంగం కాలపరిమితి విధించడం లేదు. 'సాధ్యమైనంత త్వరగా' తిప్పి పంపాలని మాత్రమే చెబుతోంది. ఒకవేళ బిల్లు ఆమో దించడానికి నిరాకరిస్తే? అలాంటప్పుడు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఒకటి, గవర్నర్ లేదా రాష్ట్రపతి మీద చట్టసభల్లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం. రెండు, ఆ బిల్లును మరోసారి పరిశీలించి ఆమోదించి పంపడం. తమిళనాడు శాసనసభ ఈ రెండో మార్గం ఎంచుకుంది. అది ప్రారంభించిన ఈ రాజ్యాంగ సంప్రదాయానికి రాజ్యాంగబద్ధత ఉందా? సుప్రీం కోర్టు ఈ అంశాన్ని చర్చించలేదు. మరొక పరిస్థితిని పరిశీలిద్దాం. గవర్నర్ ఒక బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం నివేదించినప్పుడు, రాష్ట్రపతి దానికి ఆమోదముద్ర వేయకుండా నిలిపివేస్తే, రాష్ట్ర శాసనసభ ఏం చేయాలి? రాష్ట్రపతి నుండి ఎలాంటి సందేశం రాకపోతే, శాసనసభ స్వయంగా బిల్లును పున:పరిశీలించి రెండోసారి ఆమోదించవచ్చు లేదా తిరస్కరించ వచ్చు. బిల్లు రెండోసారి సభ ఆమోదం పొందినప్పుడు, ఆమోద ముద్ర వేయడం తప్ప రాష్ట్రపతికి మరో మార్గం లేదు. ఆర్టికల్ 143 కింద, రాష్ట్రపతి సుప్రీం కోర్టును అడిగిన ప్రశ్న: రాష్ట్రపతి ఎంతకాలం బిల్లును నిలిపివేయవచ్చు? దీనికి సమాధానంగా ఒక సంప్రదా యాన్ని నెలకొల్పే అవకాశం ఇదే ఆర్టికల్ కల్పిస్తోంది. సుప్రీంకోర్టు ఈ విషయంలో మార్గదర్శక న్యాయస్థానంగా వ్యవహరించకుండా, దేశానికి సూపర్ హీరోగా, బాస్‌గా వ్యవహరించింది.

### ప్రస్తుత పరిస్థితి

ప్రస్తుత కేసులో రాష్ట్రపతి బిల్లును తిప్పి పంపలేదు, ఆమోద ముద్రా వేయలేదు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం ఇవ్వకపోయినా, లేదా సందేశంతో వెనక్కు పంపకపోయినా, శాసనసభకు ఉన్న ప్రత్యామ్నాయం ఆ బిల్లును తిరిగి పరిశీలించడం. అలా రాష్ట్రపతి సలహా లేకుండా బిల్లును పున:పరిశీలించి ఆమోదిస్తే, రాష్ట్రపతి దానికి ఆమోదముద్ర వేయడం తప్ప మరోలా చేయలేరు. భవిష్య త్తులో శాసనసభకు రాష్ట్రపతికి మధ్య విభేదాలు వస్తాయని రాజ్యాంగం ఊహించలేదు. కానీ సుప్రీం కోర్టు తీర్పు వ్యవస్థల అధికార పరిధి అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోలేదు. ఇదే ప్రధాన సమస్య. ఆర్టికల్ 145 ప్రకారం, సుప్రీం కోర్టుకు తన కార్యకలాపాలకు అవసరమైన నియమావళిని రూపొందించుకునే అధికారం ఉంది. అలాగే, ఆర్టికల్స్ 118, 208 ప్రకారం, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు తమ సభావ్యవహారాల నిర్వహణకు అవసరమైన నియమావళిని రూపొందించుకునే అధికారం కలిగి ఉన్నాయి. ఆర్టికల్స్ 122, 212 ప్రకారం సభా కార్యకలాపాలను కోర్టులో ప్రశ్నించే వీల్లేదు.

### రాష్ట్రం, కేంద్రం నడుమ వివాదమా?

భారత రాజ్యాంగం శాసనసభ, గవర్నర్ మధ్య సంబంధాన్ని స్పష్టంగా నిర్వచించింది. అయితే, ఆచరణలో అనేక సందిగ్ధతలు ఉత్పన్నమవుతున్నాయి. బిల్లులు స్పీకర్ ద్వారా మాత్రమే గవర్నర్‌కు చేరతాయి. గవర్నర్ సమ్మతి పొందే వరకు బిల్లు శాసనసభ ఆస్తిగా ఉంటుంది. ఆమోదముద్ర పడిన తర్వాత అది చట్టంగా మారుతుంది. బిల్లు ఆమోదముద్ర పొందనంత వరకు ఈ వ్యవహారంలో న్యాయస్థానం జోక్యం చేసుకోలేదు. ఆర్టికల్ 212 ప్రకారం శాసనసభ ప్రక్రియలు న్యాయస్థాన అధికార పరిధిలోకి రావు. అదే సమయంలో, ఆర్టికల్స్ 32, 131 ప్రకారం, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన లేదా రాష్ట్రం%-%కేంద్రం నడుమ వివాదాలు సుప్రీంకోర్టు పరిధిలోకి వస్తాయి. గవర్నర్ లేదా రాష్ట్రపతి బిల్లుపై సంతకం చేయకపోవడం రాష్ట్రం%-%కేంద్రం మధ్య వివాదం అవుతుందా? అలా అయ్యేట్లయితే అది సుప్రీం పరిధిలోకి వస్తుంది. సమస్య ఏమిటంటే, సుప్రీంకోర్టు తీర్పు ఈ అంశాన్ని పరిశీలించలేదు. ఈ ప్రతిష్టంభనను అధిగమించడానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి, శాసనసభ బిల్లును రెండోసారి ఆమోదించడం. దీనివల్ల గవర్నర్ ఆమోదం ఇవ్వకుండా తప్పించుకోలేరు. రెండవది, ఆర్టికల్ 156(1) ప్రకారం, రాష్ట్రపతి సంతృప్తి మేరకు గవర్నర్ పదవిలో ఉంటారు. అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్‌ను వెనక్కి పిలిపించవలసిందిగా రాష్ట్రపతిని కోరవచ్చు. తమిళనాడు అసెంబ్లీ ఈ మార్గాన్ని ఉపయోగించకపోవడం వల్ల రాజ్యాంగ సంక్షోభం ఉత్పన్నమైంది. గవర్నర్ ఒక బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసినప్పుడు, ఆయన తన అధికారాన్ని రాష్ట్రపతికి అప్పగించినట్లే. అందువల్ల రాష్ట్రపతి, గవర్నర్ ఒకే గుర్తింపు కలిగిన వారవుతారు. ఈ ముఖ్యాంశాన్ని సుప్రీం కోర్టు పరిశీలించలేదు. ఆర్టికల్ 12 ప్రకారం 'స్టేట్' అంటే రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభబీ కేంద్రంలో కేంద్రప్రభుత్వం, పార్లమెంటు అవుతాయి. కాబట్టి, రాష్టం గవర్నర్‌పై పిటిషన్ వేయడం అంటే తన మీద తనే కేసు వేసుకున్నట్లు అవుతుంది. ఇదెలా సాధ్యం? రాష్ట్రంలోని ఒక విభాగం మరొక విభాగానికి వ్యతి రేకంగా రిట్ పిటిషన్‌ను ఎలా దాఖలు చేయగలదో తేల్చడంలో అత్యున్నత న్యాయస్థానం విఫలమైంది. ఈ కారణాల వల్లనే నేను ఆ తీర్పుతో ఏకీభవించడం లేదు.

# "బాల్య వివాహ రహిత భారత్

# కార్యక్రమంలో అవగాహన సదస్సులు






(నవతరం - రాజమహేంద్రవరం) రాజమహేంద్రవరం అర్బన్‌లోని 22వ వార్డు పరిధిలో గల సంస్కృత కళాశాల మరియు ఉన్నత పాఠశాల (సదనం) లో బాల్య వివాహ రహిత భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమం లో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సి. హెచ్. అభిషాలోమ్ మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం%-%2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం నేరమని తెలిపారు. బాల్య వివాహం చేయడంలో, ప్రయత్నించడంలో లేదా సహకరించడంలో పాల్గొన్న వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉన్నదని తెలియజేశారు. విద్యార్థులు ఎవరైనా బాల్య వివాహాన్ని ఎదుర్కొనే పరిస్థితి వచ్చినప్పుడు తల్లిదండ్రులకు స్పష్టంగా చెప్పాలని, బాల్య వివాహం వద్దని ధైర్యంగా చెప్పగలగాలని సూచించారు. బాలలపై వేధింపులు, దాడులు లేదా ప్రమాద పరిస్థితులు గమనించిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందించే సేవలు, బేటీ బచావో %-% బేటీ పడావో కార్యక్రమం, సమాజంలో బాలికల రక్షణ, ప్రేమ%-%ఆకర్షణలపై అవగాహన, ఆత్మరక్షణ దృక్కోణం వంటి అంశాలను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమం ముగింపులో బాల్య వివాహ నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, పాఠశాల హెచ్.ఎం మహాలక్ష్మి, డి.ఎల్.ఎస్.ఏ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రమణ, ప్రేమ్ కుమార్, పి.ఎల్.వి. వీరబాబు, ప్రవీణ్, పాఠశాల%-%కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం



(మందస, డిసెంబర్ 12, నవతరం ) రాంపురం గ్రామానికి చెందిన కరజాడ.డిల్లేశ్వరరావు బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న నేపథ్యంలో, విదేశీ నౌకాయాన (మెర్చెంట్ నేవీ) రంగంలో పనిచేస్తున్న మెర్స్క్ ఫిటర్ గ్రూప్ యువకులు గ్రామస్తులతో కలిసి ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు వారు శుక్రవారం డిలేశ్వరరావు ను కలిసి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రూ. 86,000/- సేకరించి, గ్రామ పెద్దల సమక్షంలో ఆయన కుటుంబానికి అందజేశారు. విదేశాల్లో ఉంటూ తమ ఊరి మనిషి కష్టంలో ఉన్నాడని తెలిసి వెంటనే స్పందించిన ఈ యువకుల చేతిచేతి మానవతా విలువలకు అద్దం పడుతుంది. గ్రామ ప్రజల ఐక్యతకు కూడా ఇది మరో నిదర్శనమని పలువురన్నారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు, "గ్రామంలో ఎవరికైనా ఇబ్బంది వచ్చినప్పుడు అందరూ ఒక కుటుంబంలా కలిసి నిలిచే మన రాంపురం ప్రజల హృదయం ఎంతో గొప్పది" అంటూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి పత్రిక సమావేశం నిర్వహించిన వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను




(నవతరం - విజయనగరం ) ఈరోజు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాలు సేకరించిన పత్రాలు.. జిల్లా కార్యాలయానికి నియోజవర్గాల నుండి తరలివచ్చిన పత్రాలను రాష్ట్ర కార్యాలయానికి పంపే కార్యక్రమం లో భాగంగా గౌరవ విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు,జడ్పీ చైర్మన్,భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) విజయనగరం, ధర్మపురి తన క్యాంప్ కార్యాలయం అందు విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి పత్రిక సమావేశం నిర్వహించారు... ఈ సమావేశంలో మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణ అనేది ప్రజా ఉద్యమం.. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రాలు నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి నియోజవర్గాల నుండి తరలివచ్చిన సంతకాల పత్రాలను ఈనెల 15వ తేదీ అనగ సోమవారం నాడు ఉదయం 10 గంటలకు విజయనగరం %జవీ=% జంక్షన్ దగ్గర ఉన్న వైయస్సార్ గారి విగ్రహానికి నివాళులర్పించి అక్కడినుండి కన్యకా పరమేశ్వరి ఆలయం మీదగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. అక్కడి నుంచి ఈనెల 18న గవర్నర్ గారికి ఈ సంతకాల పత్రాలు అందజేసే కార్యక్రమం పార్టీ చేపట్టిందని అని అన్నారు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మీడియా ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శులు నెక్కల నాయుడు బాబు ,కెవి సూర్యనారాయణ రాజు , జిల్లా ఉపాధ్యక్షులు సత్తిబాబు , జిల్లా ప్రధాన కార్యదర్శిలు వర్రి నరసింహ మూర్తి,రవికుమార్ , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ , జడ్పిటిసి శ్రీర అప్పలనాయుడు పాల్గొన్నారు.

# నేడే జాతీయ లోక్ అదాలత్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జిల్లాలో 46 బెంచిలు ఏర్పాటు**



(నవతరం- రాజమహేంద్రవరం) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 13న 4వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్‌బౌన్స్, యాక్సిడెంట్, బ్యాంకుల కేసులు, ప్రీ-లిటిగేషన్ తదితర కేసులను పరిష్కరించనున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 46 బెంచిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గౌరవ హైకోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలానా కేసులను కూడా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖకు సంబంధించిన డ్యూటీ పేయిడ్, నాన్-డ్యూటీ పేయిడ్ కేసులు కూడా రాజీ ద్వారా ముగించుకోవచ్చని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కోసం మొత్తం 18,035 కేసులను రాజీ పరిష్కారానికి గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజీ ద్వారా తమ కేసులను వేగంగా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

Printed by SIRIGIRI VARADARAJU and Published by SIRIGIRI VARADARAJU on behalf of SIRIGIRI VARADARAJU,and Printed at: Kanthi Publications, Door No:2-504/1,Adityanagar colony,Arasavalli, Srikakulam, Andhra Pradesh State,532401, India,Printed and Published and Owned by SIRIGIRI VARADARAJU Door No:18-11-12/1,Krishnanagar, Rajamahendravaram,East Godavari